# యుక్తవయస్సులో ఉన్న పెద్దలు

## Young Adults

నిర్వచనాలు: జీవము - జోయె అనే గ్రీకు పదం నుండి తర్జుమా చేయబడింది, (ఇది W.E.Vine, ఎక్స్‌పోజిటరీ డిక్షనరీ ఆఫ్ న్యూ టెస్టమెంట్ వర్డ్స్ నుండి తీసుకొనబడింది).

ఇంగ్లీషు పదం జూ (zoo) నుండి జువాలజీ (zoology) వచ్చింది. జోయె (జీవము) - జీవితం యొక్క సూత్రంగా, సమగ్రమైన భావనలో ఉన్న జీవంగా, తండ్రియైన దేవుడు కలిగియుండిన జీవం వంటి జీవం వలె క్రొత్త నిబంధనలో వాడబడింది. తండ్రియైన దేవుడు అలాంటి జీవము యొక్క నాణ్యతను మానవ శరీరమును దాల్చిన తన కుమారుడు తనంతట తానే జీవముగలవాడై యుండుటకు అనుగ్రహించెను. మరియు కుమారుడైయున్న జీవము లోకములో ప్రత్యక్షమాయెను (యోహాను 5:25; 1 యోహాను 1:2)

గ్రీకు పదమైన సూకే వ్యక్తిగతమైన దానిని (individual) సూచిస్తుంది. కీర్తన 66:9 రెండు పదాల ఉపయోగాన్ని తెలియజేస్తుంది, "జీవ (జోయె) ప్రాప్తులను (సూకే) గా మమ్మును కలుగజేయువాడు ఆయనే." యోహాను 10:10 "జీవము (జోయె) కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని...", 11వ వచనం, "మంచి కాపరి గొఱ్ఱెల కొరకు తన ప్రాణము (సూకే) పెట్టును".

నాశనము (గ్రీకు. అపొలియా) అనే పదం ప్రాణిని (being) పోగొట్టడం అని అర్థమివ్వదు కాని క్షేమాన్ని (well being) పోగొట్టడమని అర్థమిస్తుంది.

## ఉపోద్ఘాతం

ఇరుకు ద్వారము మరియు సంకుచిత మార్గము యొక్క గమ్యము జీవమైయున్నది; ఈ జీవం, కేవలం దేవుని దగ్గర దొరికే జీవము వంటి నాణ్యతగలది. విశాలమైన మరియు వెడల్పైన మార్గము "క్షేమము" (well-being) ను కోల్పోయేలా నడిపిస్తుంది. మత్తయి 7:13,14లో ఉన్న యేసు పోలికలు మానవుని చిట్టచివరి గమ్యాలను వివరిస్తాయి; అయినా, అవి ఇప్పుడే ప్రారంభమవుతాయి. మనం తీసుకునే నిర్ణయం, లేదా మనం కొన్ని సార్లు నిర్ణయం తీసుకోవడానికి విఫలమవ్వడం అనేది మన జీవితాల గమనాన్ని ఇరుకైన మార్గంపై గాని విశాలమైన మార్గంపై గాని స్థిరపరుస్తుంది.

మన ప్రభువైన యేసుక్రీస్తు ఈ లోకంలోనికి వచ్చి మనకు జీవము (జోయె) ను కలుగునట్లు తన ప్రాణము (సూకే) ను ఇచ్చాడు. అలాగే మనం నిత్యత్వంలో దేవునితో జీవించేలా మనం రక్తమాంసముల శరీరంలో ఉండగా జీవించటానికి ఒక మార్గాన్ని ఆయన ప్రత్యక్షపరిచాడు. "దేవుని రాజ్యము"ను గూర్చి మరియు "ప్రభువు వాక్యమును"ను గూర్చి పౌలు చేసిన ప్రసంగముతో సమానంగా లూకా "మార్గము" అనే పదాన్ని వాడటం గమనించ దగ్గ విషయం. అపొ. కార్య. 19:8-10. జీవితాన్ని గూర్చి యేసు మనకు బోధించిన వర్తమానం దేవుడు మానవాళిని **ఎందుకు మరియు ఎలా** సృజించాడు అనే దాని చేత ముందుగానే దృఢపరచబడింది. మన తరపున ప్రయోగాలు చేయడానికి ఏమీ లేవు. ఆయన **మార్గము** పనిచేస్తుంది మరియు ఇతరులందరివి పనిచేయవు. ఈ మార్గానికి పరిశుద్ధాత్మ నాయకుడై యున్నాడు (రోమా 8-6). ఇవి క్రైస్తవ జీవిత మార్గాన్ని పరిపాలించే ఆత్మీయ నియమాలై వున్నాయి. ఆత్మీయ నియమాలు మార్చబడజాలవు. కాబట్టి, క్రైస్తవులు ఈ జీవిత నడవడిలోనికి మార్పుచెందని నియమం (unchangable law) గుండా ప్రవేశిస్తారు మరియు క్రీస్తు యేసునందు పరిశుద్ధాత్మలో అడుగులు వేస్తూ మార్పు చెందని నియమం చేత మనం జీవించుటను కొనసాగించాలి (గలతీ. 5:16-18).

ఆత్మ యొక్క ఖచ్చితమైన నియమాలను (exacting laws) బట్టి యేసు దానిని ఇరుకు ద్వారము మరియు సంకుచితమైన దారి అని పిలుస్తున్నాడు (మత్తయి 7-13, 14). మార్గము దృఢపరచబడియుండెను మరియు ఏ మాత్రమును అది మార్పు చెందదు. మనం జీవమును కలిగియుండాలంటే ఈ మార్గాన్ని కనుగొని మన జీవితాలను జీవించడమనేది మన ఇష్టంపై ఆధారపడియుంది (మత్తయి 10:24, 25). బైబిలు బోధలన్నియు దేవునిచేత ప్రేరేపించబడ్డాయి. మరియు అవి మనకు పరిశుద్ధాత్మ ప్రేరేపణ చేత అనుగ్రహించబడ్డాయి. "దైవజనుడు...పూర్ణముగా సిద్ధపడియుండునట్లు..," లేఖనమంతయు ప్రేరేపించబడింది (2 తిమోతి 3:16, 17). ఆత్మ యొక్క జీవనియమాలు క్రొత్త నిబంధనలో కనుగొనబడ్డాయి. మన హృదయాలను మరియు మన మనస్సులను తెరవాలని దేవుడు అడుగుతున్నాడు, అందుచేత ఆ నియమాలు వ్రాయబడగలవు, అంటే మన "స్వభావము"పై ముద్రింపబడగలవు. ఇదే క్రొత్త నిబంధన (హెబ్రీ. 10:15-18). మన అంతరంగ అభివృద్ధి కనిపించే (phenomena of development) వివరణలలో చాలా వాటిని యేసు కొండ మీద చేసిన తన ప్రసంగంలో ప్రకటించాడు.

బహు కొద్ది మంది మాత్రమే జోయె అనే జీవం యొక్క నాణ్యతతో తమ సూకేను అభివృద్ధిపరచుకుంటారని యేసు చెప్పాడు (మత్తయి 7:14). క్షేమము (well- being) ను పోగొట్టుకోవడంతో శ్రమపడుతూ కొనసాగే సూకేను చాలామంది ప్రజలు కలిగియున్నారు. ఈ సూకే "నాశనము" అని పిలువబడే నష్టంతో నిత్యత్వంలో బాధపడుతుంది. "తియ్యని వీడ్కోలులో పరలోకానికి కృపాయాత్ర" అనే వాగ్దానాలతో అబద్ధ ప్రవక్తల చేత క్రైస్తవ మత ప్రపంచం వైభవాన్ని పోగొట్టుకుంది. సమాధనపరచుట మరియు నీతిమంతులుగా తీర్చుట యొక్క కృపలు అనేవి మానవుని ఆత్మను తిరిగి ఆయన యొద్దకు దేవుని కుమారునిగా తెచ్చుటకు దేవుని ప్రణాళికకు

ఆధారమైయున్నవి (రోమా 5:1-11). ఈ కృపా సిద్ధాంతాలు యేసు సిలువపై ఆధారపడి యున్నవి. అవి స్థాపించబడియుండెను గనుక ప్రజలు దేవునితో సమాధానాన్ని కలిగియుండగలరు. "క్రీస్తునందు" దేవునితో ఉన్న సమాధానపు కృపయే పరిశుద్ధాత్మ సహవాసంలో క్రైస్తవుని కొరకైన జీవము (జోయె) కు ప్రారంభమైయున్నది (2 కొరింథీ. 13:14).

ఒక క్రైస్తవుని క్రొత్తజన్మ తర్వాత ఉండే మొదటి "తర్వాత మెట్టు" కొలొస్స. 3:1-17లో వివరించబడింది. క్రైస్తవుని కొరకైన కృప అనే అంశం మంచి చెడ్డల ఫలాలను గూర్చిన యేసు వివరణతో తప్పక జతచేయబడాలి (మత్తయి 7:15-20; 13:23). తీర్పు దినమున క్రైస్తవుని కొరకు ఉండే అంశం "ఫలమే" (fruit), కాని "కృప" కాదు (మత్తయి 7:21-23). ఆరోగ్యకరమైన ఉద్రేక వైఖరులను కలిగిన వ్యక్తికి మంచి చెట్టు మంచి ఫలం అనే పోలికను యేసు జత చేశాడు (మత్తయి 5:3-12). వారు సంతోషకరమైన ప్రజలు. వారు సంతోషములేని ప్రజలకు ఉప్పు మరియు వెలుగైయున్నారు (మత్తయి 5:13-16).

యౌవనస్థులు తమ జీవితంలోని యుక్త వయస్సులో కోరుకునే అవకాశాలు వారిలో చాలామందిని తమ క్షేమానికి నష్టాన్ని కలిగించేలా నడిపించు "విశాల మార్గము" పైకి నెట్టివేయునని మన గత పాఠంలో చెప్పబడింది. సంతోషంగా, చాలా మంది తమ పరిశుద్ధతను మరియు గొప్ప వెలగల ముత్యమైన దేవుని రాజ్యాన్ని తిరిగి పొందుటకై "అడుగుట, వెదకుట మరియు తట్టుట" అనే వాటిని చేయడానికి సరిచేయబడతారు (మత్తయి 7:6,7). వారెంత త్వరగా వెనక్కి తిరిగితే అంత తక్కువ సమస్య సాతాను రాజ్యం నుండి తిరిగి కోలుకోవడానికి ఉంటుంది. అపొస్తలుడైన పౌలు ఆత్మీయ కుమారుడైన తిమోతి, "లోక రాజ్యములో ఆదామునందు" ఎక్కువ సమయం ఉండని యౌవనస్థునిగా ఒక ఉదాహరణ. అయినప్పటికిని, అతడు అప్పటికీ "క్రీస్తునందు ఆదాములో" ఉండిన యౌవనస్థునిగా "ఉప్పు మరియు వెలుగు" వలె దేవుడ్ని సేవించాడు. దయచేసి 1 తిమోతి 4:9-16 చదవండి. అలాగే మన గత పాఠంలో చెప్పబడినట్లుగా, బాల్యము అభివృద్ధిపొందు సంవత్సరాలు తమ యుక్త వయస్సులో యౌవనస్థులు నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలపై గొప్ప ప్రభావాన్ని చూపిస్తాయి. తిమోతి సరియైన వాతావరణాన్ని కలిగియుండెను, ఎందుకంటే తన తల్లి మరియు అవ్వ దేవునియందలి విశ్వాసం చేత జీవించారు (2 తిమోతి 1:5). ఈ పాఠ్యాంశంలో శరీరం మరియు ఆత్మ రెండిటి యొక్క పూర్తి అభివృద్ధి తర్వాత ఉన్న మానవ జీవిత కాలమునకు మన అభ్యాసం వెళుతుంది.

## పాఠం

మన పాఠాన్ని ప్రారంభించడానికి ఆదాము హవ్వలు ఎరిగినవారుగా (aware) మారిన సందర్భానికి మనం తిరిగి వెనక్కి వెళ్ళాల్సిన అవసరత ఉంది. వారు మంచి చెడుల తెలివిని పొందిన తర్వాత తమ దిగంబర శరీరాలను గూర్చి వారు ఎరిగిన వారైయ్యారు (ఆది. 2:25; 3:7). చిన్న పిల్లలు వారి దిగంబర శరీరాలను గూర్చి ఎరిగిన వారు కారు; అయిననూ, వారి తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉంటారు. ఏదో ఒక విషయంలో స్తబ్దతగా నేర్చుకునే వారి నైపుణ్యత ద్వారా తమ దిగంబరత్వాన్ని గూర్చి పిల్లలు తెలుసుకుంటారు. లేదా వారి తల్లిదండ్రులు "బట్టలు ధరించే ఉండు" అని సూచనలు ఇవ్వడం చేత పిల్లలు తెలుసుకుంటారు. అప్రస్తుతమైన భాగాలను గూర్చి పిల్లలు అవమానంగా బాధపడకుండునట్లు తల్లిదండ్రులు జాగ్రత్తపడాలి, "ప్రత్యేకమైన వినయము"తో పిల్లల్ని సంబోధించాలి. 1 కొరింథీ. 12:23. ప్రవర్తనను నియంత్రించుటకై యేసు అపరాధాన్ని ఉపయోగించ లేదు. ఆయన సత్యాన్ని ఉపయోగించాడు; కాబట్టి, తల్లిదండ్రులు తమ పిల్లలకు వినయము (modesty) ను జాగ్రత్తగా వివరించి ప్రదర్శించటానికి సమయం తీసుకోవాలి.

మానవత్వం యొక్క వారి సామర్థ్యాలన్నిటిలో మనస్సు, హృదయం, మనస్సాక్షి మరియు శరీరం పరిపక్వత చెందుచుండగా "వినయమనే దృక్పథము" మరియు "అహం సరిహద్దుల దృక్పథము" రెండూ కలిసి పిల్లలలో అభివృద్ధి చెందుతాయి. ఒక సంవత్సరం వయస్సున్నప్పుడు, పిల్లలు వారి స్వంత శరీరంలో ఉన్నారనే తమ అవగాహనతో అహంతో కూడిన హద్దు అభివృద్ధి చెందడం ప్రారంభిస్తుంది. ఈ వయస్సులో ఒక క్రొత్త పరిస్థితిని వారెదుర్కొన్నప్పుడు "అనుకోని అందోళనా" దాడులు వారి మనస్సులో నాటబడవచ్చు (susceptible). ప్రేమించే తల్లిదండ్రుల సహాయంతో, మూడు సంవత్సరాల వయస్సున్నప్పుడు శిశు సంబంధమైన సంరక్షణ (infantile narcissism) లేదా అహంకారతత్వం (egocentrism) నుండి వారు దూరమవ్వడం ప్రారంభిస్తారు. శరీరంలో తమ "స్వభావము"ను గూర్చి యౌవనస్థులు చాలా జాగ్రత్త కలిగియుంటారు. "ఆదాము నందు" మనం పొందిన ఎరిగి యుండుట అనే దానితో పాటు వచ్చిన గుణాలలో (endow-ments) ఒకటి మనల్ని మనం పరిశీలించుకొను శక్తి. ప్రజలు వారు ఏమి ఆలోచిస్తున్నారో దానిని గూర్చి వారు ఆలోచించగలరు (1 కొరింథీ. 2:11). వారెలా భావిస్తున్నారనే దానిని గూర్చి వారు ఆలోచించగలరు. ఈ సామర్థ్యత యౌవనస్థులలోను యౌవనులైన పెద్దలలోను చాలా చురుకుగా ఉంటుంది.

క్రైస్తవులమైన మనం "మేలు కీడులను వివేచింపవలసిన" అవసరత ఉంది, అందుచేత మన కొనసాగే పరీక్షలను జరిగించు ఆరోగ్యకరమైన మనస్సాక్షిని మనం కలిగియుండగలము (హెబ్రీ. 5:14). పవిత్రమైన మనస్సాక్షి ఒక ట్రాఫిక్ సిగ్నల్ వలె పనిచేస్తుంది (హెబ్రీ. 9:14; 10:22; 1 పేతురు 3:16). మన ప్రవర్తన మంచిగా ఉన్నప్పుడు ఇది మనకు ఆకు పచ్చని సిగ్నల్ ఇస్తుంది మరియు మన ప్రవర్తన చెడుగా ఉన్నప్పుడు ఎర్రని సిగ్నల్ ఇస్తుంది. ఏది మంచి మరియు ఏది చెడు అనే వాటిని గూర్చి స్పష్టత లేని క్రైస్తవులు బలహీన మనస్సాక్షిని

కలిగియుంటారు (1 కొరింథీ. 8:7). మంచి చెడులను దృఢపరచుటకు దేవుని వాక్యాన్ని ఉపయోగించని కొంత మంది మత ప్రజలు చెడిపోయిన మరియు వాత వేయబడిన మనస్సాక్షిని కలిగి యుంటారు (1 తిమోతి 4:2; తీతు 1:15,16).

యుక్త వయస్కులు కలిగియున్న "పరిశీలించే అహము"ను బట్టి ఇతర ప్రజల దృష్టికి సంబంధించి తమ్మును తాము బాగా పరిశీలించుకుంటారు. గమనించగల ఇతరులు వారిని గూర్చి ఏమి ఆలోచిస్తారో మరియు ఏం భావిస్తారో అని బాగా ఎరిగినవారైయుంటారు. ఇతరులు వారిని దృష్టిస్తారని ఆలోచించే విధానంతో వారి స్వంత ఏకైక గుర్తింపును అభివృద్ధి చేసుకోవటంలో వారు గుర్తించడానికి జాగ్రత్తపడతారు. గుర్తింపునకు సంబంధించి ఏది మంచిది మరియు ఏది చెడ్డది అనే విషయంలో వారు గనుక సరిగా నడిపించబడకపోతే, ఇతరులకు సంబంధించి తమ్మును తాము దృష్టించుకోవటంలో అతిగా స్వ-మనస్సాక్షిగలవారై వాస్తవికతను గూర్చి భయ కంపితులుగా మారగలరు. గుర్తింపు ప్రాముఖ్యమైనది మరియు ఇది యుక్తవయస్సులో ఉన్న వ్యక్తి యొక్క ఆత్మీయ ఎదుగుదలలో ఒక భాగమై యుండాలి. క్రైస్తవులకు గుర్తింపు అనేది చాలా ప్రాముఖ్యమైనదని ప్రభువు పరిగణించాడు, అందుకే మనం దేవుని కుమారులమని మన ఆత్మలతో సాక్ష్యమివ్వటానికి ప్రభువు మనకు పరిశుద్ధాత్మను అనుగ్రహించాడు (రోమా 8:16). దేవుని కుమారుడు అనే గుర్తింపును కలిగియుండని ప్రజలు లోకంలో ఉన్న స్ఫూర్తి ప్రదాతల (role models) నుండి తమ గుర్తింపును పొందడానికి ప్రయత్నిస్తారు (రోమా 12:2).

"పాత్రపై అయోమయస్థితి"తో బాధపడు యౌవనస్థులు తమ స్వాభావిక అవసరతల కొరకైన సంతృప్తిని పొందడానికి వారు చేసే ప్రయత్నంలో వారి పట్ల విశ్వము స్నేహభావం లేనిదైయున్నట్లు భావిస్తారు. వారి ప్రబలమైన అవసరతలలో ఒకటి "సాధించుట." యౌవనస్థులు ఏదైనా ఒకదానిని సాధించుటకు బలమైన వాంఛను కలిగియున్నారు, అదే స్వాభావికమైన అక్కర. దేవుని చేత ఇవ్వబడిన మరొక అవసరత - మహిమ కొరకైన వారి బలమైన అక్కరను సంతృప్తిపరచుకునే నిమిత్తం వారు ప్రశంసలు పొందవలెనని కోరుకుంటారు. ఏకైక విశిష్టమైన దానిని సాధించుటలో వారికి కావలసినంత అనుభవం మరియు సామర్థ్యం లేనందు వలన, వారు తరచూ "వదిలివేయబడ్డాము/విసర్జింపబడ్డాము" అన్నట్లు భావిస్తారు. వారు నిస్పృహగా మారవచ్చు.

ఎరిచ్ ఎరిక్సన్ రూపొందించిన "మానసిక సమాజ అభివృద్ధి యొక్క స్థానముల" ను ఒక్కసారి త్వరగా చూస్తే, అనేక మంది యుక్తవయస్కులు తమ బాధను దాచుకోవడానికి విశాల మార్గంలో పయనమై లోక పద్ధతులను ఎందుకుఉపయోగిస్తున్నారో అర్థమవుతుంది. అపనమ్మకంతో, అపరాధంతో, న్యూనతా భావాలతో మరియు పాత్రపై అయోమయ స్థితితోను యుక్తవయస్సులోనికి ప్రవేశించే వారు సాధించుట మరియు మహిమ కొరకైన వారి అవసరత తీర్చబడుటకు ఖచ్చితంగా సమస్యను కలిగియుంటారు. దేవుని కుమారుని వలె నుండు నిత్యజీవమును తమ ప్రపంచదృక్పథంలో కలిగియుండు యౌవనస్థులు మహిమ కొరకైన వారి అవసరత, నిరీక్షణపై ఆధారపడి యుంటుందని గ్రహిస్తారు (రోమా 2:7, 10; 8:24, 25). ఇతరులు తమ అవసరతల కొరకైన సంతృప్తి కోసం సాతాను ప్రపంచంలో అడగటం మరియు వెదకటం చేస్తారు. దేవుడిచ్చిన ప్రతి ఆరోగ్యకరమైన అవసరత కొరకు సాతాను ఒక కార్యక్రమాన్ని కలిగియున్నాడు, కాని వాడు అబద్ధమాడతాడు (యోహాను 8:44; ఎఫెసీ. 2:1-3; 1 పేతురు 4:3-5). స్వాభావిక అవసరతలను పొందటంలో జీవ నియమము తృణీకరించబడినప్పుడు, దురాశ అనేది సంతృప్తిరపచబడజాలని బలమైన కోరికను అభివృద్ధి చేస్తుంది.

**జీవితంలోని యౌవనదశలో** యుక్తవయస్సునందున్న వ్యక్తి కోసం ఏం ఉంటుందో అనే దానికి మన ఆలోచనలను తీసుకువెళ్దాం. మరొక సారి ఎరిక్సన్ పటం, వారి జీవితపు తెర వెనుక ఏమి ఉందో చూడటానికి ప్రవచనాత్మక దృష్టిని ఇస్తుంది. తిమోతి ఆనందించిన తర్ఫీదును గనుక యౌవనస్థులు కలిగియుంటే వారు దేవునియందలి నమ్మకంతో తమ యౌవనదశ జీవితంలోనికి ప్రవేశిస్తారు. ఆయన సృష్టించిన ఈ విశ్వము స్నేహపూర్వకంగా ఉంటుందని వారు విశ్వాసాన్ని కలిగియున్నారు. సాధించుటకు మరియు ఫలవర్థకంగా నుండుటకు వారు సాధారణ శక్తి సామర్థ్యాలతోను, నేర్చుకునే శక్తి సామర్థ్యాలతోను అలంకరింపబడియున్నారని వారు నమ్ముతారు. వారి స్వంత గుర్తింపును రూపొందించుకోవడంలో తమకు స్ఫూర్తి ప్రదాతలుగా వేర్వేరు "ప్రవక్తలను" వారు పరిశీలిస్తారు మరియు యేసును అంగీకరిస్తారు. దీనియంతటి అర్థమేమిటంటే మనం ధన్యతలు అని పిలిచే వ్యక్తిత్వ లక్షణాలను వారి స్వభావం కలిగియుంటుంది. వారు తమ లక్ష్యాలపై ముందుకు కదిలేలా వారికున్న బలమైన గుణానికి శక్తి ఉంది. నిత్యత్వంలో దేవునితో ఆయన కుమారునిగా జీవించు జీవిత లక్ష్యం పట్ల కోపం, అనైతికత్వం మరియు పటిష్టత లేకపోవటం అనే వాటి వలన ఇది బలహీనపరచబడ లేదు.

ఈ యౌవన స్త్రీ గాని యౌవన పురుషుడు గాని తమ తల్లిదండ్రులపై ఆధారపడియుండే స్థితి నుండి బయటకు వచ్చారు, అక్కడ వారు తమ ఉద్రేకాలను ప్రవర్తనను నియంత్రించు కొనవచ్చును. తమ సొంత ఆర్థిక భారమును అంగీకరి ంచుటకు, వారు ఆ ఆలోచనలో ఉండి దానిని అంగీకరించుటకు సిద్ధపడవచ్చును (థెస్స 4:11). అద్భుతమైన ప్రపంచ అంతర వ్యక్తిగత సంబంధాలలోనికి కదులుటకు వారు సిద్ధముగా ఉన్నవారు. వారు నైతిక ప్రవర్తనగల వ్యక్తులు; అనగా:

-తగిన అనుకూలమైన స్వ-రూపము.

-దృఢనిశ్చయతా భావము.

-నిర్ణయాలు తీసుకొనుటకు నైపుణ్యతలు.

మంచి చెడులను గూర్చి వారి స్వంత తీర్పులను వెల్లడి చేసే స్థితిలో వారున్నారు. ప్రతిఫలాలపై కాక సూత్రాలపై ఆధారపడి అవకాశాలను ఎన్నుకునే మంచి అలవాటును వారు కలిగియున్నారు. వారు పని ప్రారంభించడానికి ముందుగా సంగతులెలా పని చేస్తాయోనని చూసే అలవాటును వారు కలిగియున్నారు గనుక వారు లక్ష్యాలను ఏర్పరచుటకు శక్తిమంతులై యున్నారు. వారు తమ లక్ష్యాలను చేరేలా తమ ప్రణాళికపై వారు "చేయడానికి ఇష్టము" (will to act) ఉంది. వారి ఇష్టము (will) అనేది వారి "స్వభావం" చేత వశపరచబడుతుంది ఎందుకంటే వారి స్వభావం దేవుని చిత్తము యొక్క వశంలో ఉంటుంది (1 కొరింథీ. 7:37; మత్తయి 6:10). వారు మనస్సులోను, హృదయంలోను, మనస్సాక్షిలోను మరియు శరీరంలోను పరిపక్వత చెందియున్నారు. అన్యోన్యాశ్రయమైన సంబంధాలకై తమ స్వతంత్రతను వదిలి వేయటానికి వారు సరిపడేలా ఎదిగియున్నారు.

దయచేసి గమనించండి; ఒక వ్యక్తి ఇతర ప్రజలతో ఆరోగ్యకరమైన అన్యోన్యా శ్రయమైన సంబంధంలో సరిగా పనిచేయగలుగుటకు ముందు స్వతంత్రత స్థితికి ఆ వ్యక్తి తప్పక ఎదగాలి. వారు స్వతంత్రులుగా మారినప్పుడు, వారు సమాజంలో స్థానాన్ని పొందుటకు సిద్ధంగా ఉంటారు. క్రైస్తవులు దేవుని కొరకై "ఉప్పు మరియు వెలుగు"గా ఉండేలా ఒక బలమైన దృఢనిశ్చయతతో సంఘ సభ్యులుగా పనిచేస్తారు. అభివృద్ధి చెందుటకు మరియు దేవుని రాజ్యంపై రాజైన యేసుక్రీస్తును సేవించుటకు వారు క్రీస్తు శరీరంలో ఒక పాత్రను ఎన్నుకుంటారు (రోమా 12:4-8; ఎఫెసీ. 4:1).

ఇప్పుడు ఈ యౌవన పురుషుడు లేదా యౌవన స్త్రీ వివాహం కొరకు సిద్ధపడ్డారు మరియు వారికి సూచించబడిన పాత్ర కుటుంబంలో ఉంటుంది. లైంగిక సంబంధం కొరకైన వారి స్వాభావిక వాంఛను మళ్లించుకొని (sublimate) వివాహం లేకుండా ఈ శక్తిని ప్రభువును సేవించడానికి ఉపయోగించటాన్ని వారు కోరుకోవచ్చు (1 కొరింథీ. 7:32-38). వారొకవేళ క్రైస్తవులైయుండి వివాహం చేసుకోదలిచినట్లయితే దేవుని చిత్త ప్రకారంగా వారి వివాహం కోసం భాగస్వామిని ఎన్నుకొనుటకు వారు నిర్ణయమును తీసుకొనుటలో ఆసక్తిపరులైయుంటారు.

- ఆమె గాని అతడు గాని జీవితంలో అవకాశం కోసం వారి స్వంత నిర్ణయాన్నితీసుకొనే హక్కును దేవుడు ప్రతి వ్యక్తికి ఇచ్చాడు. మరియు అదే సమయంలో వారుతీసుకున్న నిర్ణయం కొరకై బాధ్యత వహించాలి. ఇది భార్య మరియు భర్తకు ఇద్దరికి వర్తిస్తుంది. అబద్ధమాడటానికి ఉన్న తన అవకాశం కొరకై అననీయ బాధ్యుడు మరియు సప్పీరా అబద్ధమాడటానికి తన భర్తతో ఆమెకున్న ఒప్పందం కొరకై ఆమె బాధ్యురాలు (అపొ. కార్య. 5:1-11). ఖచ్చితంగా, ఒక భాగస్వామిని కనుగొనడంలో సహాయమనేది అభినందించదగింది; పురుషుడు కావచ్చు లేదా స్త్రీ కావచ్చు ఎన్నుకోవడం అనేది వ్యక్తిగతమైనది (ఆది. 24:57, 58).
- దేవుని కుమారులు మరియు కుమార్తెలు ఏ పరిస్థితిలోను అవిశ్వాసితో కలిసి జోడుగా ఉండరు, ప్రత్యేకంగా వివాహ విషయంలో జోడుగా ఉండరు (2 కొరింథీ. 6:14-18). ఇరువురు ఒకటిగా మారేది వివాహం. వాస్తవానికి, వివాహమైన తర్వాత క్రైస్తవునిగా మారిన వ్యక్తి తన భాగస్వామితో "ఏకశరీరము"గా మిగిలియుండుటకు స్వేచ్ఛ కలిగియున్నాడు లేదా ఒకవేళ వారి భాగస్వామి తమతో ఉండటానికి ఇష్టపడకపోతే "అట్టి సందర్భాలలో సహోదరునికైనను సహోదరునికైనను నిర్బంధము లేదు. సమాధానముగా ఉండుటకు దేవుడు మనలను పిలిచియున్నాడు." 1 కొరింథీ. 7:15.
- వివాహంలో దేవుడే కడపటి అధికారియైయున్నాడు, ప్రభుత్వాలు నాగరికత విషయాలలో దేవుని చేత నియమించబడ్డాయి. సాంస్కృతిక అభిప్రాయాలు లేదా వ్యక్తిగత అభిప్రాయాలు తప్పక దేవుని చిత్త ప్రకారమైయుండాలి. పరిసయ్యులకు యేసు ఇచ్చిన ప్రతిస్పందనను వినండి:

> *ఆయన-సృజించినవాడు ఆదినుండి వారిని పురుషునిగాను స్త్రీనిగాను సృజించెననియు- ఇందు నిమిత్తము పురుషుడు తల్లిదండ్రులను విడిచి తన భార్యను హత్తుకొనును, వారిద్దరును ఏకశరీరముగా ఉందురని చెప్పెననియు మీరు చదువలేదా? కాబట్టి వారికను ఇద్దరుకాక ఏకశరీరముగా ఉన్నారు గనుక దేవుడు జతపరచినవారిని మనుష్యుడు వేరుపరచకూడదని చెప్పెను. మత్తయి 19:4-6.*

- ఈ లేఖనం నుండి మనం ముగించగలిగింది ఏమిటంటే దేవుడు వివాహంలో ఒక పురుషుణ్ని మరియు ఒక స్త్రీని కలిపే శక్తియైయున్నాడు. వేరుపరచడానికి ఆయనకు మాత్రమే శక్తి ఉంది.
- ఏ ఐక్యతలోనైనా ఉండే మరే ఇతర లైంగిక సంబంధములైనా సరే లైంగిక అపవిత్రత నుండి మరియు లైంగిక అక్రమం నుండి వస్తాయి (రోమా 1:24-27).
- దేవుని చేత తయారు చేయబడిన ఐక్యత ఒక క్రొత్త కుటుంబంగా మారుతుంది. దీని అర్థమేమిటంటే అతడు గాని ఆమె గాని వారి తల్లిదండ్రులపై ఉన్న వారి దృష్టిని వదిలేస్తారు. వారు ఇది చేయగలరు ఎందుకుంటే వివాహం యొక్క అన్యోన్యాశ్రయమగు స్థితికి ప్రవేశించడానికి ముందు వారిరువురూ తమ స్వతంత్రతను పొందియున్నారు.
- వారిరువురూ తమ స్వతంత్రతను విడిచిపెట్టి ఏకశరీరంగా మారటానికి ఇష్ట పడుచున్నారు. దీని అర్థమేమిటంటే లైంగిక ప్రేమలో వారు తమ శరీరాలను ఒకరితోనొకరు పంచుకోగలరు (ఆది. 2:24, 25; 1 కొరింథీ. 7:2-5). ఒకయౌవన స్త్రీ అలాగే ఒక యౌవన పురుషుడు

లైంగిక సంబంధం కొర్కైన ఒక స్వాభావిక అవసరతను కలిగియుంటారు. ఒకరినొకరు సమానమైన సంతృప్తిని ఇవ్వటానికి, పొందటానికి బాధ్యతను కలిగియున్నారు. ఈ అలవాటు "నీవు గెలువు, నేను గెలుస్తాను" అని పిలువబడుతుంది. ఈ అలవాటును స్వీకరించటానికి ఉండే ఇష్టం అనేది క్రైస్తవ వ్యక్తిత్వంలోనికి ధన్యతలను కూర్చుకోవడానికి ఉండే ఇష్టంపై ఆధారపడి ఉంది.

- దేవుడు నియమించినట్లుగా వివాహమందు వారు ఇరువురూ భర్త మరియు భార్య అనే పాత్రను అంగీకరించడానికి ఇష్టపడుచున్నారు. చూడండి. 1 కొరింథీ. 11:3; ఎఫెసీ. 5:22, 23; 1 పేతురు 3:1-7.
- వివాహానికి ముందుగా అగత్యమైనట్లుగా ఉన్న "ప్రేమలో పడటం" అనే పాశ్చాత్య సంస్కృతికి విరుద్ధంగా ప్రేమ గుణం మరొకటి ఉంది, అది క్రైస్తవులు రెండును "ఏక శరీరం"గా మార్పు చెందింపజేయాలని దేవుడ్ని అడగటానికి సిద్ధపడకముందే వారి చేత తప్పక నిర్ణయించబడాల్సి వుంది. ఈ ప్రేమకు గ్రీకు పదం "అగాపే". "నేను మీతో చెప్పునదేమనగా, మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించువారి కొరకు ప్రార్థన చేయుడి." మత్తయి 5:44 లో ఇలా యేసు చెప్పినప్పుడు ఇలాంటి ప్రేమను గూర్చియే ఆయన మాట్లాడాడు. వివాహ జీవితంలో ఈ లేఖనం వాస్తవమైన ఆవశ్యకతను కలిగియుండగలదు.
- ఇలాంటి ప్రేమ గుణం ఒక క్రైస్తవ వివాహానికి పునాది (ఎఫెసీ. 5:22-23). పురుషుడు మరియు స్త్రీ వారు వివాహం చేసుకోవడానికి ఎప్పుడు సిద్ధంగా ఉన్నారో మరియు ఎవరిని వివాహం చేసుకోవడానికి కోరికను కలిగియున్నారో అనేవి వ్యక్తిగతంగా నిర్ణయించుకునేవైయున్నాయి. వారిరువురూ ఒకటిగా ఉండవలెనంటే వారు స్పష్టంగా ఒకరినొకరు తప్పక కోరుకోవాలి. ఈ ప్రక్రియకు సాంకేతిక పదం "క్యాథెక్సిస్" (ఘ్ప్రవఞఅం) అని పిలువబడుతుంది. దీని అర్థమేమిటంటే ఒక వ్యక్తిలో గాని, వస్తువులో గాని, తలంపులో గాని కలిగియుండే మానసిక శక్తి యొక్క పెట్టుబడి లేదా ఉద్రేకశక్తి యొక్క పెట్టుబడి (వెబ్‌స్టర్ డిక్షనరీ). ప్రేమపై (అగాపే) ఆధారపడిన ఒకని వివాహానికున్న సిద్ధపాటులో ఈ ప్రక్రియను మనం అన్వయించి నప్పుడు, వారి స్వాభావిక అవసరతలన్నిటిని పొందడంలో విజయులుగా ఉండేలా ఒకరినొకరు తీర్మానాన్ని తీసుకుంటారు -కేవలం వారి లైంగిక అక్కరలు మాత్రమే కాదు. ఈ వివాహమందు ప్రతి వర్గం తమ్మును తాము ప్రేమించు కొనుచున్నప్పటికిని, అదే సమయంలో వారి భాగస్వామిని కలుపుకొనుటకై తమ అహం సరిహద్దులను విశాలపరచుకొంటున్నారు. ఇదే అగాపే ప్రేమ జరిగించేదై వుంది. చూడండి, 1 కొరింథీ. 13:4-7. యౌవన పురుషుడు మరియు యౌవన స్త్రీ తమ వివాహానికి ముందు ఈ లేఖనంలో ప్రేమ అనే పదాన్ని తమ స్వభావంతో భర్తీ చేయాలని నిర్ణయించుకున్నారు. దేవుని ప్రేమాగుణంపై ఆధారపడిన వివాహం పరిపక్వత చెందిన పటిష్టమైన వ్యక్తులను కోరుతుంది.
- వివాహ ప్రమాణముల తర్వాత "ప్రేమలో పడటానికి" సమయమిదే, అంటే వివాహమైన దంపతులు తమ అహం సరిహద్దులను విడిచిపెట్టి వివాహపాన్పు నందు ఒకటిగా మారతారు (1 కొరింథీ. 7:3-5; హెబ్రీ. 13:4).

తమ లైంగిక కోరికలను సంతృప్తిపరచుకోవడానికి లింగబేధమున్న మరొక వ్యక్తితో సన్నిహిత సంబంధాన్ని సాధించుటకు అవకాశాన్ని యౌవనులైన వారికి దేవుడు అనుగ్రహించే మార్గమే వివాహం. ఈ "ప్రేమలో పడటం" అనే కార్యంలో పిల్లలను కలిగియుండటం చేత వారు తమ యొక్క పునరుత్పత్తిని సాధించవచ్చు. ఈ సాధించుట అనేది ఒక బలమైన అక్కరకు నెరవేర్పుగా ఉంది. దైవిక కుటుంబం యొక్క అభివృద్ధి మరియు పోషణ అనేవి ఇరువర్గాలకు గొప్ప సంతృప్తినిచ్చేవై వున్నాయి.

ఒక భాగస్వామిని ఎన్నుకునేటప్పుడు పురుషుడైనా సరే, స్త్రీ అయినా సరే జాగ్రత్త పడాలి. మళ్లీ ఎరిక్సన్ పటాన్ని దయచేసి గమనించండి. న్యూనతా భావాలతోను మరియు పాత్రపై అయోమయ స్థితిలోను అధికమింపబడిన యుక్తదశను దాటే యౌవన పురుషులు, యౌవన స్త్రీలు అన్యోన్యతతో సమస్యను కలిగియుంటారు. వారు తమ అహం సరిహద్దులలో ఒంటరిగా ఉండటానికి మరింత సౌఖ్యంగా భావిస్తారు. సాంఘిక అంగీకరణ కొర్కైన తమ అవసరత కోసం సంతృప్తిని పొందలేని చోట సమాజం నుండి తప్పించుకోవడానికి ఒంటరితనం అనేది వారి సంరక్షణ వల. అన్యోన్యత (intimacy) అనేది సంతోషకరమైన వివాహానికి ఒకే ఒక్క ఆధారం (bed rock)

తమ అహం సరిహద్దులలో ఒంటరిగా భావిస్తున్న యౌవనులైన పురుషుడు లేదా స్త్రీ కొన్నిసార్లు కలుసుకున్నప్పుడు వారు తమ ఒంటరితనాన్ని ఒకరితో నొకరు పంచుకోవడం చేత వారు ఆహ్లాదాన్ని కనుగొనవచ్చు. ఇది ఒక అద్భుతమైన మైమరపించే భావనను ఇరువురికీ కలుగచేస్తుంది. వారిక ఏ మాత్రమును జీవితంలో ఒంటరివారు కారు. వారు హఠాత్తుగా తమ అహం సరిహద్దులను విడిచిపెట్టి సౌఖ్యమైన ఐక్యతను సంతోషిస్తారు. సాధారణంగా ఇది "ప్రేమలో పడటం" అని పిలువబడుతుంది. ఇది చాలా గొప్ప భావన, కాని ఇది బలంగా వారి లైంగిక అక్కరల చేత ప్రేరేపించబడింది. ఇది తరచుగా యౌవనస్థులకు జరుగుతుంది గనుక ఈ సంగతిని మనం అర్థం చేసుకుంటాము. యౌవనస్థుల లైంగిక అవసరతలు బలంగా ఉండటం వలన అన్ని సందర్భాలలోను ఒక యౌవన పురుషునికి, ఒక యౌవన స్త్రీకి మధ్య ఇలా తరచూ జరుగుతుందని

మనం గ్రహిస్తాము. ఇది విజాతియమైన సంబంధము (heterogeneous relationship) కాని చోట, అక్రమమైనది (perverted) (రోమా 1:26,27; 1 కొరింథీ. 6:15-20).

లైంగిక వాంఛ అనేది ఆరోగ్యకరమైన కోరిక మరియు ఇది శక్తి కోసం గొప్ప మూలమై వుంది; అయినా, చాలా త్వరగా తమ వివాహానికి ఆధారం కోసం అగాపే ప్రేమ వైపుకు ఇరువురూ తిరగక పోతే ఎక్కువ కాలం నిలిచియుండే వివాహంగా అది ఉండదు. ప్రియమైన వారి కోసం ఒకని అహం సరిహద్దులను విస్తరింపచేయటంలోను మరియు ప్రేమలో పడటం అనే మైమరిపించే భావన కోసం అహం సరిహద్దులను వదిలివేయడంలోను ఉన్న వ్యత్యాసాన్ని మనం అర్థం చేసుకోవాల్సిన అవసరత ఉంది. సమస్య ఏమిటంటే అహం సరిహద్దులు అకస్మాత్తుగా వాటి స్థానంలోనికి అవి వచ్చేస్తాయి. "హనీమూన్ అయిపోయింది" అంటే అర్థమిదే. ప్రేమలో పడటం అనేది గొప్ప భావన కాదని చెప్పడం కాదు; అయిననూ, వివాహం తర్వాత అహం సరిహద్దులు వాటి స్థానంలోనికి అవి వచ్చేసినప్పుడు కూడా వారి కుటుంబాన్ని నిర్మించుకొను ప్రేమ (అగాపే) ను వారు ఇంకా కలిగియుంటారు. పురుషుడు మరియు స్త్రీ తమ అహం సరిహద్దులను విడిచిపెట్టినప్పుడు మరియు వివాహం కాకుండా శరీరంలో ఒకటైనప్పుడు, వారి అహం సరిహద్దులు వాటి స్థానంలోకి అవి హఠాత్తుగా వచ్చేస్తాయి. హఠాత్తుగా, వారి సంబంధాన్ని కదిలించే శక్తి అదృశ్యమవుతుంది. "దురాశ" (cupid) అని లోకం పిలిచే దాని చేత వారు వెర్రివారవుతారు. ఈ అంశంపై మరింత సమాచారం కావాలంటే డా. ఎమ్. స్కాట్ పెక్ (మానసిక తత్వవేత్త) వ్రాసిన "ది రోడ్ లెస్ ట్రావెల్డ్" అనే పుస్తకాన్ని దయచేసి చదవండి. అందులో అద్భుతమైన ప్రేమ కల్పితం అనే అధ్యాయాన్ని చూడండి.

## చర్చకోసం ప్రశ్నలు

1. ఒక క్రైస్తవుని జీవితానికి ఇరుకు ద్వారమును మరియు సంకుచితమైన మార్గమును యేసు ఎందుకు సూచించాడు?
2. ఆదాము హవ్వలు ఎరిగినవారుగా మారటాన్ని గూర్చిన ఆవశ్యకత ఏమిటి?
3. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను నియంత్రించటానికి అవమానాన్ని వాడటంలో ఉన్న గొప్ప ప్రమాదం ఏమిటి?
4. మంచి చెడులను గూర్చి క్రైస్తవులకు బాగా ఎందుకు తెలియబడాలి?
5. ఎరిగియున్న దానితో పాటుగా మానవ జాతి పొందిన శక్తివంతమైన సామర్థ్యం ఏమిటి?
6. వారు యౌవనులు కాకమునుపు ఒక వ్యక్తి అభివృద్ధి పరచుకునే జీవిత గుణం యొక్క ప్రభావం ఏమిటి?
7. సాధించుటకున్న యౌవనస్థుల స్వాభావిక అవసరత వారికి సమస్యను ఎందుకు ఇస్తుంది?
8. స్వాభావిక అవసరతల కొరకై సాతాను కార్యక్రమంలోను మరియు క్రీస్తునందున్న దేవుని కార్యక్రమంలోను ఉన్న వ్యత్యాసం ఏమిటి?
9. ఈ పాఠం యొక్క మన అభ్యాసంలో తిమోతి ప్రాముఖ్యమైన వ్యక్తిగా ఎలా మారాడు?
10. అన్యోన్యాశ్రయమైన వ్యక్తి యొక్క బలాలు ఏమిటి?
11. అన్యోన్యాశ్రయ సంబంధాలను ఒక వ్యక్తి పరిగణించకమునుపు స్వతంత్రత కలిగియుండటం ఎందుకు ప్రాముఖ్యమైయున్నది?
12. ఆధారపడిన స్థితి నుండి స్వతంత్రతకు కదిలివెళ్లిన ఒక వ్యక్తి యొక్క రెండు మంచి అలవాట్లను పేర్కొనండి.
13. వివాహం కొరకు భాగస్వామిని ఎన్నుకోవడానికి ఇరువర్గాలలో ఎవరికి అవకాశ మియ్యబడింది?
14. క్రైస్తవులు క్రైస్తవుల్నే ఎందుకు వివాహం చేసుకోవాలి?
15. "అహం సరిహద్దుల"కు సంబంధించిన "ప్రేమలో పడటం" అనే దృక్పథాన్ని వివరించండి.
16. ఒక సంబంధం కోసం - అహం సరిహద్దులను "వదిలివేయడం" మరియు ఒక సంబంధం కోసం - అహం సరిహద్దులను "విశాలపరచడం" మధ్య ఉన్న వ్యత్యాసం ఏమిటి?